


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

గుంటూరు పల్నాడు

బుధవారం 14 మే 2025 - పేజీలు 8

బియ్యం ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయి. దీంతో సామాన్య ప్రజలు బియ్యం కొనుగోలు చేయాలంటే కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బహిరంగ మార్కెట్లో బియ్యం ధర విపరీతంగా పెరుగుతోంది. ప్రస్తుతం రైతుల దగ్గర ధాన్యం లేదు. గతంలో ధాన్యం కొనుగోలు చేసిన వ్యాపారులు వాటిని నిల్వచేసి మార్కెట్లో మాంద్యం సృష్టించడంతో బియ్యం రేటు పెరుగుతోందని చెబుతున్నారు. పెరుగుతున్న బియ్యం రెండు కంట్రోల్ చేయడంలో అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారు. దీనికి తోడు మార్కెట్‌లో ధాన్యం కొరత ఏర్పడటం, నిల్వలుతరిగిపోతుండటంతో ధరలు అంతకంతకూ పెరుగుతున్నాయనే వాదన కూడా ఉంది...

# బాబోయ్..బియ్యం కొనలేం...

- పొరుగు రాష్ట్రాలకు తరలిపోయిన ధాన్యం
- అన్ని రకాలు కిలో రూ.50 పైనే
- వ్యాపారుల వద్ద ధాన్యం నిల్వ
- బ్రాండ్ల పేరుతో బియ్యం విక్రయం
- పాత బియ్యం పేరుతో మోసం
- పాలిష్ చేసి చౌక ధరల బియ్యం బీపీటీల్లో కల్తీ

*గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో*

బియ్యం ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయి. కొంతమంది బియ్యం వ్యాపారులు మార్కెట్లో కొరత సృష్టించి ధరలు అనూహ్యంగా పెంచుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ఏడాది మన జిల్లాలో పండిన వరి ధాన్యం పెద్ద ఎత్తున పొరుగు రాష్ట్రాలకు తరలిపోయినట్లు దీనివల్ల మార్కెట్‌లో ధాన్యం కొరత ఏర్పడటం, నిల్వలు తరిగిపోతుండటంతో ధరలు అంతకంతకూ పెరుగుతున్నాయి. సన్నరకాలు కిలో బియ్యం ధర టోకు మార్కెట్‌లో కిలో రూ.54 నుంచి రూ.58 వరకు విక్రయిస్తున్నారు. టోకు మార్కెట్‌లో బీపీటీ పాత బియ్యం కిలో రూ.55, కొత్తవి రూ.52, హెచ్ఎంటీ రకం కిలో రూ.56, జేజీఎల్ కిలో రూ.57 వంతున అమ్ముతున్నారు. టోకు వ్యాపారుల నుంచి రిటైల్ వ్యాపారులు వినియోగదారులకు అమ్మేసరికి కిలోకు రూ.2 నుంచి రూ.4 వరకు పెంచి విక్రయిస్తున్నారు. కొన్ని రకాలు వివిధ బ్రాండ్ల పేరుతో కిలో రూ.61కు విక్రయిస్తున్నారు. సాధారణ రకాల బియ్యం కిలో రూ.52 ధర పలుకుతుండటంతో సామాన్యులు కొనుగోలు చేయలేక అల్లాడిపోతున్నారు. మార్కెట్‌లో ధాన్యం నిల్వలు తరిగిపోవడం, సన్నరకాల బియ్యం కొరత ఉండటంతో ధరలు పెరుగుతున్నాయని వ్యాపారులు చెబుతున్నారు. చేబ్రోలు ప్రాంతానికి చెందిన మిల్లు యజమాని ఒకరు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని ధరలు ఈసారి చూస్తున్నామన్నారు. అయినప్పటికీ నాణ్యమైన ధాన్యం నిల్వలు లేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. గతేడాది నిల్వచేసిన వ్యాపారులకు పెద్దగా లబ్ధి చేకూరకపోవడంతో ఈసారి నిల్వలపై ఆసక్తి చూపలేదన్నారు. గ్రామాల్లోనూ రైతులు వద్ద నిల్వలు అంతంత మాత్రంగానే ఉన్నాయన్నారు. మూడు నెలలుగా

మిగతా 3లో

# వినుకొండ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం





## నలుగురు దుర్మరణం

**దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన డిప్యూటీ సీఎం పవన్, ఐటీ మంత్రి నారా లోకేష్**

**వినుకొండ, మేజర్ న్యూస్:** వినుకొండ మండలం శివాపురం వద్ద బొప్పాయి కాయల లోడుతో నరసరావుపేట వైపు వస్తున్న బొలెరో ట్రాలీని ఎదురుగా వస్తున్న లారీ మంగళవారం ఢీకొనడంతో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో నలుగురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ఘటనలో ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలెం మండలం గడ్డమీదిపల్లికి చెందిన వ్యవసాయ కూలీలు మృతి చెందారు. పమాదం లోరెండు వాహనాలుబోల్తాపడ్డాయి. బొలెరో వాహనంపై కూర్చున్న వ్యవసాయ కూలీలు దాని కింద చిక్కుకుపోయారు. వీరిని కాపాడటానికి చేసిన ప్రయత్నం ఫలించలేదు. వాహనాన్ని పక్కకు తీసేసరికి ముగ్గురు దాని కింద పడి మరణించారు. గాయపడిన మరో నలుగురిని వినుకొండ ఆసుపత్రికి తరలించారు. వినుకొండ ఆసుపత్రికి తీసుకెళ్లే క్రమంలో మరో వ్యవసాయ కూలీ దారిలో మృతి చెందాడు .. ప్రమాదంలో మృతి చెందిన వారిలో.పగడాల సుబ్బమ్మ, రమణారెడ్డి,

మిగతా 3లో

# ల్యాండ్ రికార్డ్ డిజిటలైజేషన్ పై రెండు రోజుల వర్క్ షాప్

- గుంటూరులో కార్యక్రమం నిర్వహణ
- 15, 16 తేదీల్లో స్థానిక ఐటీసీ వెల్కమ్ హోటల్ లో ఏర్పాటు
- పాల్గొననున్న కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** జాతీయస్థాయిలో జరుగుతున్న కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ వర్క్ షాప్ ఈసారి గుంటూరు కేంద్రంగా జరగబోతుంది. గ్రామీణ అభివృద్ధి కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ప్రయత్నం

మిగతా 3లో

## కలెక్టర్ కార్యాలయంలో మాక్ డ్రిల్ నిర్వహణ




**గుంటూరు, మేజర్ న్యూస్ :** వరదలు, తుఫానులు , అగ్నిప్రమాదాలు వంటివి సంభవించినపుడు తక్కువ నష్టం , ముఖ్యంగా ప్రాణహాని జరగకుండా చేపట్టాల్సిన చర్యలపై బుధవారం జిల్లా కలక్టర్ కార్యాలయంలో మాక్ డ్రిల్ నిర్వహిస్తున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి ఎన్.ఎస్.కే.ఖాజావలి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ లోని డీఆర్సీ హాల్ లో జిల్లా రెవెన్యూ అధికారి ఎన్.ఎస్.కే.ఖాజావలి , విపత్తు నిర్వహణ శాఖ డిస్ట్రిక్ట్ ప్రాజెక్టు మేనేజర్ ఏ.లక్ష్మీ కుమారి , జిల్లా అగ్నిమాపక శాఖాధికారి శ్రీనివాస రెడ్డి లతో కలసి అగ్నిప్రమాదంపై కలక్టరేట్ లో నిర్వహించే మాక్ డ్రిల్ పై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి ఎన్.ఎస్.కే.ఖాజావలి మాట్లాడుతూ రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ ఆదేశాల మేరకు బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద అగ్నిప్రమాదాలు సంభవించినపుడు చేపట్టాల్సిన చర్యలపై మాక్ డ్రిల్ జరుగుతుందన్నారు. విపత్తుల నిర్వహణకు సంబంధించి అగ్నిమాపక , పోలీసు , ఎన్డిఆర్ఎఫ్ , ఎస్డీఆర్ఎఫ్ , వైద్య ఆరోగ్య శాఖ , ఇతర శాఖలు తక్షణమే స్పందించడం ద్వారా బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించడంతో పాటు అవసరమైన వైద్య సహాయాన్ని సకాలంలో అందించే అవకాశం వుంటుందన్నారు. కలక్టరేట్ లో జరిగే మాక్ డ్రిల్ లో అగ్నిప్రమాదం సంభవిస్తే ఉద్యోగులు సురక్షిత ప్రదేశానికి చేరుకోవడం , ప్రమాదంలో చిక్కుకున్న వారిని, గాయపడిన వారిని సురక్షిత ప్రదేశాలకు అగ్నిమాపక శాఖ , పోలీసు శాఖ తరలించడం , క్షతగాత్రులకు వైద్య సహాయం అందించడం వంటి కార్యక్రమాలు ప్రాక్టికల్ గా చేయడం జరుగుతుందన్నారు. దీనికి సంబంధించి సంబంధిత శాఖలు ఏర్పాట్లు , సామాగ్రి సిద్ధం చేసుకోవాలన్నారు. ప్రమాదాలు సంభవించినపుడు కార్యాలయాల్లో పని చేసే ఉద్యోగులు స్పందించాల్సిన విధానంపై కూడా అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం మాక్ డ్రిల్ ను విజయవంతంగా నిర్వహించేలా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఇన్చార్జ్ డియం అండ్ హెచ్ ఓ డా.శ్రావణ బాబు, డి సి హెచ్ ఎస్ మయానా మజీదాబి , కలక్టరేట్ ఏ.ఓ పూర్ణచంద్ర రావు , పోలీస్ , పరిశ్రమలు , మున్సిపల్ , రెవెన్యూ , కలక్టరేట్ కార్యాలయ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.


### అన్నదాత సుఖీభవ పథకాన్ని నమోదు చేసుకోవాలి

**మండల మండల వ్యవసాయాధికారిణి పి. సంధ్యారాణి**



**పెదకాకాని మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అన్నదాత సుఖీభవ పథకం కార్యక్రమం మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న రైతు సేవా కేంద్రాల్లో నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారిణి పి సంధ్యారాణి మంగళవారం తెలిపారు. మండల వ్యవసాయ కార్యాలయంలో మాట్లాడుతూ పట్టాదారు పాస్ పుస్తకాలు, 1బి అడంగల్ ఆధార్ జిరాక్స్ కాపీలతో రైతు సేవా కేంద్రాలలో తమ పేర్లను ఈనెల 20వ, తేదీలోపుగా నమోదు చేసుకోవాలని తెలిపారు.

### నేడు పెద్ద చెరువు సుందరీకరణ పనులు ప్రారంభం



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** పట్టణంలోని భవాని నగర్ వద్ద గల పెద్ద చెరువు సుందరీ కరణ పనులను గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాస రావు ప్రారంభోత్సవం చేయనున్నట్లు కమిషనర్ పర్వతనేని శ్రీధర్ తెలిపారు. బుధవారం సాయంత్రం నాలుగు గంటలకు శాసనసభ్యులు ప్రారంభోత్సవం చేయనున్నట్లు పట్టణ ప్రముఖులు అందరూ కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు.

# ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరించాలి

- **సీఈవో బి రామారావు వెల్లడి**
- **11.60 లక్షల మంది ప్రకృతి వ్యవసాయ విధానాన్ని అనుసరిస్తున్నారు**
- **భూ ఆరోగ్యాన్ని కాపాడటం మనందరి విధి**
- **3 రోజులపాటు రాష్ట్ర స్థాయిలో శిక్షణ**
- **ప్రకృతి వ్యవసాయ విస్తరణకు కలిసికట్టుగా కృషి చేయాలి**

**గుంటూరు జిల్లా నేటి దిన పత్రిక సూర్య బ్యూరో:** రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయ విస్తరణకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని రైతు సాధికార సంస్థ ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బి. రామారావు స్పష్టం చేశారు. మంగళవారం గుంటూరు లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ప్రకృతి వ్యవసాయంపై మూడు రోజుల పాటు ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి శిక్షణా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు..

రాష్ట్ర వ్యాప్తంగా రైతు సేవ కేంద్రాలలో పనిచేసే వి ఏ ఏ (విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ లు), వి హెచ్ ఏ (విలేజ్ హార్టీకల్చర్ అసిస్టెంట్ లు) లకు ప్రకృతి వ్యవసాయంపై సంపూర్ణ అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో శిక్షకులను తయారు చేయడం కోసం ఈ శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో రాష్ట్రంలోని 26 జిల్లాల నుంచి వచ్చిన వ్యవసాయ శాఖ కు చెందిన అధికారులు, రైతు సాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు. రాష్ట్ర స్థాయి శిక్షణ ముగిసిన అనంతరం ఇక్కడ శిక్షణ పొందిన వారిని జిల్లాలలో డివిజన్ స్థాయిలో శిక్షణా కార్యక్రమాలను ఏర్పాటు చేసి రైతు సేవ కేంద్రంలో పని చేసే సిబ్బందికి శిక్షణ ఇస్తానని చెప్పారు.. ఈ సంధర్భంగా శిక్షణా కార్యక్రమ ప్రారంభోపన్యాసంలో సీఈఓ రామారావు మాట్లాడుతూ రాష్ట్రంలో 11.60 లక్షల మంది రైతులు 13 లక్షల ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం విధానాలు అనుసరిస్తున్నారని, నేషనల్ రిసోర్స్ ఆర్గనైజేషన్ గా గుర్తించ బడ్డ రైతు సాధికార సంస్థ ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందిందన్నారు . ప్రకృతి వ్యవసాయం వల్ల రైతుల సంక్షేమంతో పాటు ప్రజల ఆరోగ్యం, నేల ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని అన్నారు. ప్రధానంగా ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్, 365 రోజుల పచ్చదనం నేల ఆరోగ్యంపై మంచి ప్రభావం చూపుతుందని చెప్పారు. గ్రామ స్థాయిలో రైతులతో అత్యంత సన్నిహితంగా పనిచేసే రైతు సేవ కేంద్రం సిబ్బంది రైతులలో పరివర్తన తీసుకు వచ్చి ప్రకృతి వ్యవసాయం దిశలో వెళ్ళేలా ప్రోత్సహించాలని చెప్పారు విత్తన దశ నుంచి విత్తనం వరకు రైతులు ప్రకృతి వ్యవసాయం చేసేలా కృషి చేయాలని చెప్పారు.. మూడు రోజుల శిక్షణలో నేర్చుకొన్న అంశాలను గ్రామ స్థాయి వరకు చిత్త శుద్ధితో తీసుకువెళ్లాలని సూచించారు. ఈ సంధర్భంగా రైతు సాధికార సంస్థ సీనియర్ కన్సల్టెంట్ డీవీ రాయుడు మాట్లాడుతూ వ్యవసాయం సంక్షోభంలో ఉందనే విషయం అందరికీ తెలుసునని, ప్రకృతి వ్యవసాయంను ప్రత్యామ్నాయంగా రైతులందరి చెంతకు తీసుకువెళ్ళి రైతులకు ఆర్థిక తోడ్పాటు అందించాలని అన్నారు. మహిళా సంఘాల సహకారంతో గతంలో కూడా సుస్థిర వ్యవసాయం కోసం కృషి చేయడం జరిగిందన్నారు. ప్రకృతి వ్యవసాయ ఛేంజ్ ఏజెంట్ లు గా వ్యవహరించి రైతులందరినీ ప్రకృతి వ్యవసాయం లోకి తీసుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రకృతి వ్యవసాయంపై అనేక పరిశోధనలు జరుగుతున్నాయని గుర్తు చేశారు.




వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయం నుంచి హాజరైన డిప్యూటీ డైరెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామ స్థాయిలో అందరూ కలిసికట్టుగా కృషి చేస్తే ప్రకృతి వ్యవసాయం ను మరింత సమర్థవంతంగా అమలు చేయవచ్చునని తెలిపారు. ఈ మూడు రోజుల శిక్షణా కార్యక్రమంలో మీలోని సందేహాలను నివృత్తి చేసుకోవాలని శిక్షకులకు సూచించారు. ఈ సంధర్భంగా ప్రకృతి వ్యవసాయం వెనుక దాగిఉన్న సైన్స్ పై రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ టి. విజయ్ కుమార్ చేసిన వీడియో ప్రసంగం ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో రైతు సాధికార సంస్థ సీనియర్ థి మాటిక్ లీడ్ లు గోపీచంద్, చంద్రశేఖర్, థి మాటిక్ లీడ్ చక్రవర్తి, సీనియర్ కన్సల్టెంట్ లు రామచంద్రం, రవిచంద్ర, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్ర స్థాయిలో నేరస్తుల కదలికలపై నిఘా పెట్టాలి..



- **నేరస్తులను నియత్రించేందుకే కార్డన్ సెర్చ్ ఆపరేషన్**
- **ఎస్పీ సతీష్ కుమార్ వెల్లడి**
- **సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటు**

**గుంటూరు క్రైమ్, మేజర్ న్యూస్ :** కొత్తపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని రామిరెడ్డి తోట కాలనీలో ఈస్ట్ డిఎస్పీ అబ్దుల్ అజీజ్ ఆధ్వర్యంలో మంగళవారం కార్టాన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ పాల్గొని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నేరస్తుల కదలికలను కనిపెట్టి, అసాంఘిక, చట్టవ్యతిరేక కార్యకలాపాలను నిరోధించడానికి సుమారు 80 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ ఆపరేషన్ లో సరైన పత్రాలు లేని, నంబర్ ప్లేట్లు లేని 60 ద్విచక్ర వాహనాలను, మూడు ఆటోలు స్వాధీనం చేసుకున్నారు . వాటికి సంబంధించిన సరైన ధ్రువపత్రాలను పోలీస్ లకు అందిస్తే వాటిని తిరిగి సంబంధిత యజమానులకు అప్పగిస్తామని లేని ఎడల కేసులు నమోదు చేస్తామని చెప్పారు. మొబైల్ సెక్యూరిటీ చెక్ డివైసెస్ అనే పరికరాలను ఉపయోగించి కొంతమంది అనుమానితుల వేలిముద్రలు, చేతి ముద్రలను పరిశీలించగా విజయనగరానికి చెందిన ఒక సెల్ ఫోన్ దొంగను కనిపెట్టి అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. .నలుగురు రౌడీషీటర్లు, ఇద్దరు సస్పెక్ట్ షీటర్లను పరిశీలించారు. గుంటూరు నగరంలో అసాంఘిక , చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధానికి తగిన చర్యలు తీసుకుంటున్నాం.తరచుగా లాడ్జీలు, రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు మొదలగు ప్రదేశాలలో ఆకస్మిక తనిఖీలు చేపడతామని చెప్పారు. పోలీస్ గస్తీ ముమ్మరం చేసి, నిఘా పెంచడానికి ఆయా ప్రదేశాలలో సీసీ కెమెరాలును అమర్చడం జరిగింది.ప్రజలు, వ్యాపార సముదాయాల వారు తమ పరిసరాలలో సీసీ కెమేరాలను అమర్చుకోవాలని ఎస్పీ సూచించారు. డ్రోన్ కెమెరాలతో కొన్ని వీడియోలను చిత్రీకరించారు. ఆ వీడియోల ఆధారంగా ఏ ఏ ప్రాంతాల్లో అసాంఘిక కార్యకలాపాలు జరగడానికి అవకాశం ఉన్నదో పరిశీలించి, ఆ ప్రాంతాల్లో పటిష్ట నిఘా ఏర్పాటు చేస్తామన్నారు. శాంతి భద్రతలను పరిరక్షించడానికి అసాంఘిక శక్తుల ఆగడాలకు అడ్డుకట్ట వేయడం, చట్ట వ్యతిరేక కార్యకలాపాలను నిరోధించడం,జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చడం వంటివి ముఖ్య లక్ష్యాలుగా ఈ కార్డెన్ సెర్చ్ ఆపరేషన్లు నిర్వ వస్తున్నట్లు ఎస్పి స్పష్టం చేశారు. ఇప్పటికే గుంటూరు పట్టణంలోని అరండల్ పేట, లాలాపేట, నగరం పాలెం పోలీస్ స్టేషన్ల పరిధిలో ఈ కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. అదేవిధంగా జిల్లాలోని తెనాలి, తుళ్లూరు, నార్త్, సౌత్ పోలీస్ సబ్ డివిజన్ల పరిధిలో కూడా కార్డన్ మరియు సెర్చ్ ఆపరేషన్ నిర్వహించడానికి ప్రణాళికలు. రూపొందిస్తున్నామన్నారు. శ్ఎస్పీ గారితో పాటు ఈస్ట్ డిఎస్పీ అబ్దుల్ అజీజ్ , కొత్తపేట సీఐ వీరయ్య చౌదరి , లాలాపేట సీఐ శివప్రసాద్, పాత గుంటూరు సిఐ సోమయ్య ఇతర సీఐలు, ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

# టెన్త్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

**ఈనెల 19 నుండి 28 వరకు పరీక్షల నిర్వహణ**

**హాజరుకానున్న 4,224 మంది విద్యార్థులు**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** పదవ తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు , ఇంటర్మీడియట్ (ఓపెన్ స్కూల్) పబ్లిక్ పరీక్షలు సజావుగా జరిగేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పకడ్బంధీ ప్రణాళికా ప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎన్.ఎస్.కే.ఖాజావలి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని డిఆర్ఓ ఛాంబర్ లో జిల్లా రెవెన్యూ అధికారి ఎన్.ఎస్.కే. ఖాజావలి పదవ తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు , ఇంటర్మీడియట్ ( ఓపెన్ స్కూల్ ) పబ్లిక్ పరీక్షల నిర్వహణపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు 19-05-2025 నుండి 28-05-2025 వరకు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.45 వరకు జరుగుతాయని , ఈ పరీక్షలకు జిల్లాలో 4,224 మంది విద్యార్థులు 27 కేంద్రాలలో పరీక్షలకు హాజరు అవుతున్నారన్నారు. ఇంటర్మీడియట్ ( ఓపెన్ స్కూల్ ) పబ్లిక్ పరీక్షలు 19-05-2025 నుండి 24-05-2025 వరకు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30వరకు జరుగుతాయని , ఈ పరీక్షలకు జిల్లాలో 971 మంది విద్యార్థులు 6 కేంద్రాల్లో హాజరు అవుతున్నారన్నారు. వేసవి ఎండలు దృష్ట్యా పరీక్షా కేంద్రాల వద్ద సురక్షితమైన మంచినీరు ఏర్పాటు చేయాలని , వైద్య ఆరోగ్య శాఖ వారు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్స్ తో పాటు మెడికల్ క్యాంప్ లను ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షలు జరుగుతున్న సమయంలో విద్యుత్ అంతరాయం లేకుండా విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించాలన్నారు. కాన్ఫిడెన్షియల్ మెటీరియల్ స్ట్రాంగ్ రూమ్ వద్ద , మెటీరియల్ తరలించే వాహనాల ఎస్కార్ట్ , పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన బందోబస్తుకు పోలీసు శాఖ చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షా కేంద్రాల్లో పూర్తిస్థాయిలో మురుగు దొడ్లు , శానిటేషన్ సక్రమంగా వుండేలా విద్యా శాఖ, మున్సిపల్ శాఖ చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షా కేంద్రాలకు అవసరం మేరకు ఆర్ టీ సి బస్సులు నడిపేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఇఓ రేణుక, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఎగ్జామ్స్ కే. వెంకట రెడ్డి, జియంసీ డిప్యూటీ కమిషనర్ సిహెచ్. శ్రీనివాస్ , హెల్త్ సూపర్వైజర్ నాగవర్ధన్ , మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఉషా కిరణ్ , ఎస్ బి ఎస్ ఐ మహమ్మద్ రఫీ పాల్గొన్నారు.



## వినుకొండ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

**మొదటిపేజి తరువాయి**

బొట్టు అంకమ్మ, బొట్టు రామాంజిగా గుర్తించారు. తీవ్రంగా గాయపడిన బొలెరో వాహన డ్రైవర్ కదిరి నాగేశ్వరావు పరిస్థితి విషమంగా ఉంది. ఈ ప్రమాదంలో పగడాల శివమ్మ, కన్నీబోయిన నాగలక్ష్మికి గాయాలు కాగా వారికి వినుకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. ప్రమాదంపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఏపీ ఐటీ విద్యాశాఖ మంత్రి..మంత్రి నారా లోకేశ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శివాపురం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్నివిధాలా అండగా నిలుస్తుందని చెప్పారు. . రోడ్డు ప్రమాదంలో చనిపోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాని అన్నారు. మృతుల కుటుంబ సభ్యులకు లోకేశ్ తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ల్యాండ్ రికార్డ్ డిజిటలైజేషన్ పై రెండు రోజుల వర్క్ షాప్

**మొదటిపేజి తరువాయి**

కారణంగా ఈ వర్క్ షాప్ రెండు రోజులు పాటు గుంటూరులో ఈ వర్క్ షాప్. జరుగుతుందని కేంద్రమంత్రి కార్యాలయం వెల్లడించింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. దేశంలోని ప్రతీ పౌరుడికి ఆధునిక సాంకేతికతతో కూడిన భూ రికార్డులను అందించడమే చేయంగా కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుంది. డిజిటల్ ఇండియా ల్యాండ్ రికార్డ్స్ ఆధునికీకరణ కార్యక్రమం చేపట్టింది. ఇందులో భాగంగా ఉద్దేశించి కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ రెండు రోజుల వర్క్ షాప్ ను ప్రజల ముందుకు తీసుకురానుంది. కాగా గ్రామీణ అభివృద్ధి కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని తీసుకున్న ప్రత్యేక చొరవతో గుంటూరులో చేపడుతూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. కాగా గుంటూరులోని స్థానిక ఐటిసి వెల్కమ్ హోటల్లో మే నెల 15, 16వ తేదీల్లో ఈ వర్క్ షాప్ ను కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తుంది. ఈ కార్యక్రమానికి కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ,, ఏపీ రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ,, ఏపీ రెవెన్యూ ప్రత్యేక ప్రధాన సెక్రటరీ జయలక్ష్మి , కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ సెక్రటరీ మనోజ్ జోషి అలాగే వివిధ రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి ఇతర అదనపు సెక్రటరీలు, జాయింట్ సెక్రటరీలు, డైరెక్టర్లు కూడా ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు.

### పెనుగొండ కి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణంలోని జనరల్ మర్చంట్ అసోసియేషన్, నరసరావుపేట కు ఎంతోకాలంగా అధ్యక్షులు మరియు వైభవ్ జ్యువెలర్స్ అధినేత పెనుగొండ వెంకటేశ్వరరావు మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి వెంకటేశ్వరరావు భౌతికకాయాన్నికి పూలమాల వేసి, నివాళు లర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో ఆయన వెంట మిట్టపల్లి రమేష్ ,కంజుల రాంకోటి రెడ్డి ,కురగంటి శ్రీనివాసరెడ్డి , మిట్టపల్లి శేఖర్ , అన్నే చంద్ర మోహన్ , మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## పంచాయతీ గ్రేడ్ల మార్పుపై సమీక్ష సమావేశం

**గుంటూరు, మేజర్ న్యూస్ :** మంగళవారం సాయంత్రము గుంటూరు కలెక్టరు కార్యాలయంలో మంగళవారం ఇంచార్జీ కలెక్టరు ఎ. భార్గవ తేజ అధ్యక్షతన గ్రామ పంచాయతీల గ్రేడుల మార్పుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి, గుంటూరు, డివిజినల్ పంచాయతీ అధికారులు , డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో గ్రామ పంచాయతీల గ్రేడుల మార్పుపై సంబందించి ఇంచార్జీ కలెక్టరు పలు సూచనలు చేశారు.

# ఐటి, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో ఐదు లక్షల ఉద్యోగాలే ప్రభుత్వ లక్ష్యం

- **నెలాఖరుకు మన మిత్ర ద్వారా అందుబాటులోకి 400 రకాల సేవలు**
- **ఐటి, ఎలక్ట్రానిక్స్, ఆర్ టిజిఎస్ అధికారులతో మంత్రి లోకేష్ సమీక్ష**



**తాడేపల్లి, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో కొత్తగా తమ సంస్థలను ఏర్పాటుచేయడానికి ముందుకు వచ్చిన పెద్ద కంపెనీలకు అవసరమైన అనుమతులను త్వరితగతిన మంజూరుచేసేందుకు ప్రతికంపెనీకి ఒక నోడల్ ఆఫీసర్ ను నియమించాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. ఉండవల్లి నివాసంలో ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల ఉన్నతాధికారులతో మంత్రి లోకేష్ మంగళవారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విశాఖ నగరాన్ని అత్యాధునిక సాంకేతికతల కేంద్రంగా, ఐటి హబ్ గా తీర్చిదిద్దాలన్నది ప్రభుత్వ లక్ష్యమని, ఇందుకోసం ప్రణాళికలు రూపొందించాలని కోరారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 91 ఐటి, ఎలక్ట్రానిక్స్ కంపెనీలు రూ.91,839 కోట్ల పెట్టుబడులు, 1,41,407 ఉద్యోగాలు కల్పించేందుకు ముందుకు వచ్చాయని, వాటికి త్వరితగతిన అనుమతులు మంజూరుచేయాలని అధికారులకు సూచించారు. సాధ్యమైనంత త్వరగా కంపెనీలు ఏర్పాటుచేసేలా సంబంధిత కంపెనీల ప్రతినిధులతో సంప్రదింపులు జరపాలన్నారు. రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలో ఐటి, ఎలక్ట్రానిక్స్ ఉద్యోగాలు కీలకపాత్ర పోషిస్తాయని, రాబోయే ఐదేళ్లలో ఐటి, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో ఐదు లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఐటి కంపెనీలకు చెల్లించాల్సిన ప్రోత్సాహక బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. ప్రభుత్వానికి సంబంధించిన పౌరసేవలన్నీ వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అందు బాటులో ఉంచాలని మంత్రి లోకేష్ ఆదేశించారు. ప్రస్తుతం 317రకాల సేవలు మనమిత్ర యాప్ లో అందుబాటులో ఉన్నాయని, నెలాఖరుకు 400రకాల సేవలకు విస్తరించాలన్నారు. రెవెన్యూశాఖతో పాటు వివిధరకాల సేవల సమయాన్ని తగ్గించేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి సర్టిఫికెట్ బ్లాక్ చెయిన్, క్యూఆర్ కోడ్ తో నిర్ధారించుకునేలా టెక్నాలజీతో అనుసంధానం చేయాలని సూచించారు. మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీలు, పంచాయితీల్లో పన్నుల బకాయిల వివరాలు వాట్సాప్ లో వచ్చేలా ఏర్పాట్లు చేయాలన్నారు. బకాయిలకు సంబంధించి ఎప్పటికప్పుడు అలర్ట్ మెసేజ్ లు పంపేలా చూడాలని, ఆర్ టిజిఎస్ కు సంబంధించి డేటా పాయింట్లు, కెపిఐలను ఇంటిగ్రేట్ చేయాలన్నారు. భారత ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రాధాన్య పథకాలకు సంబంధించి రియల్ టైమ్ సమాచారాన్ని ఆర్ టిజిఎస్ లో పొందుపర్చాలన్నారు. సచివాలయం నుంచి గ్రామస్థాయికీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ ను అనుసంధానం చేయాలన్నారు. తుఫానులు, వరదలు, పిడుగులు పడటం వంటి వాతావరణ సమాచారాన్ని రియల్ టైమ్ లో అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జూన్ 9,10 తేదీల్లో విశాఖపట్నంలో జరిగే ఈ-గవర్నెన్స్ జాతీయ సదస్సుకు విస్తృత ఏర్పాట్లు చేయాలని, వివిధ శాఖలకు సంబంధించి సమాచారాన్ని అంతంటినీ ఏకీకృతం చేసి ఒక వెబ్ సైట్ లో పొందుపర్చి ఎఐ ఎనేబుల్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ను మరింత సరళతరం చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. వివిధ రకాల చిరు వ్యాపారాలు, చిన్న పరిశ్రమలకు సంబంధించి సింగిల్ సర్టిఫికేషన్ ఉండేలా క్యూఆర్ కోడ్, బ్లాక్ చెయిన్ టెక్నాలజీ అనుసంధానిం చాలన్నారు. ప్రభుత్వానికి సంబంధించి అన్నిరకాల జిఓలు, యాప్ లను సింగిల్ ప్లాట్ ఫాంపైకి తెచ్చి ఒకే వెబ్ సైట్ లో అందుబాటులోకి తేవాలని మంత్రి లోకేష్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఐటి అండ్ సి సెక్రటరీ కాటంనేని భాస్కర్, స్పెషల్ సెక్రటరీ బి.సుందర్, ఎకనమిక్ డెవలప్ మెంట్ బోర్డు సిఇఓ సాయికాంత్ వర్మ, ఎపి టెక్నాలజీ సర్వీసెస్ ఎండి సూర్యతేజ్, ఆర్ టిజిఎస్ సిఇఓ ప్రకార్ జైన్ తదితరులు పాల్గొన్నారు.

# జడ్పీ ఆస్తుల పరిరక్షణకు అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### జడ్పీ చైర్పర్సన్ కత్తెర హెని క్రిస్టినా ఆదేశం



**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్:** జిల్లా పరిషత్ ఆస్తుల పరిరక్షణతో పాటు భూములు ఆక్రమణలకు గురి కాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్మన్ కత్తెర హెని క్రిస్టినా సూచించారు. గుంటూరు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం జరిగిన ఎంపీడీవోలు పరిపాలన అధికారుల సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అదేవిధంగా ప్రారంభోత్సవాలు ,సభలు సమావేశాల సమయంలో ప్రోటోకాల్ తప్పనిసరిగా పాటించాలని సూచించారు . జిల్లా పరిషత్ కు రావలసిన ఆదాయం విషయంలో జాగ్రత్త వహించాలని చెప్పారు. అదే విధంగా జిల్లా పరిషత్ కు సంబంధించి రేవుల వేలం పాటలు, షాపింగ్ కాంప్లెక్స్ ల రావలసిన బకాయిలు తదితర విషయాలను గురించి చర్చించారు. ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఆమె అధికారులకు సూచించారు. జిల్లా పరిషత్ పరిధిలో ఉన్న కళ్యాణ మండపాలు షాపులు ఇతర ఆదాయ వనరులకు సంబంధించిన విషయాలను అడిగి తెలుసుకున్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన సీఈవో జ్యోతి బస్సు మాట్లాడుతూ జిల్లా పరిషత్తుకు సంబంధించిన బకాయిలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా కృష్ణా నదిపై తిరిగే పడవల వివరాలను తెలుసుకున్నారు. వాటి వలన వచ్చే ఆదాయం గురించి అడిగారు. బకాయిలను త్వరగా గతిన వసూలు చేయాలని కోరారు ఆయా మండలాల సంబంధించిన ఆడిట్ ను త్వరితగతిన సమర్పించాలని సూచించారు. డిప్యూటీ సి ఈ ఓ కృష్ణ మాట్లాడుతూ ప్రతినెల ఇవ్వాల్సిన నివేదిక వివరాలను ఎంపీడీవోలను అడిగారు. అదే విధంగా యాన్యువల్ అకౌంట్స్, అడ్మినిస్ట్రేషన్ రిపోర్ట్, పెండింగ్ లో ఉన్న బకాయిలను కోర్టులో ఉన్న కేసుల వివరాలు అడిగారు. వివిధ అంశాలపై పూర్ణచంద్రారెడ్డి, శోభారాణి ,తోట ఉషాదేవి నివేదిక సమర్పించారు. కార్యక్రమంలో అకౌంట్స్ ఆఫీసర్ సామ్యూల్ పాల్ పాల్గొన్నారు.

# బాబోయ్ బియ్యం కొనలేం...!!

**మొదటిపేజి తరువాయి**

ఇదేవిధంగా ఉందని చెప్పారు ఉమ్మడి గుంటూరు జిల్లాలో గతేడాది ఖరీఫ్ సీజన్, రబీ సీజన్‌లో ధాన్యం ఎక్కువగా తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాలకు తరలిపోయింది. అక్కడి వ్యాపారులు వచ్చి గుంటూరు జిల్లాలోని కృష్ణా డెల్టా ఆయకట్టు పరిధిలో విస్తారంగా పండిన సన్నరకాల ధాన్యం కొనుగోలు చేసి తీసుకెళ్లిపోయారు. ఇక్కడి మిల్లర్లు కూడా ఎక్కువగా నిల్వ చేయడానికి ఆసక్తి చూపలేదు. పల్నాడులో పెద్ద రైతులు ధాన్యాన్ని గోదాముల్లో, డెల్టాలో పురులలో నిల్వ చేసేవారు. ఈఏడాది నిల్వచేసిన రైతులు సంఖ్య బాగా తగ్గింది. దీనికితోడు ఖరీఫ్ సీజన్ పంట కోత సమయంలో వచ్చిన వర్షాల వల్ల ధాన్యం నాణ్యత దెబ్బతింది. దీంతో రైతులు అప్పట్లో అమ్ముకోవడానికే మొగ్గుచూపారు. రబీ సీజన్‌లో పల్నాడు జిల్లాలో పరిమితంగా వచ్చిన ధాన్యాన్ని తెలంగాణ వ్యాపారులు ఎక్కువగా కొనుగోలు చేసి తీసుకెళ్లారు. దీంతో గత మూడు నెలలుగా ఇక్కడ ధరలు పెరుగుతున్నాయి. ప్రస్తుతం నెల్లూరు జిల్లాలో ఇప్పుడిప్పుడే కోతలు మొదలయ్యాయి. అక్కడి ధాన్యాన్ని తమిళనాడు, తెలంగాణ వ్యాపారులు కొనుగోలు చేసి తీసుకెళ్లడానికి సిద్ధమయ్యారు. అక్టోబరు చివరి నాటికి తెలంగాణలో ధాన్యం మార్కెట్‌కు వచ్చే అవకాశం ఉంది. సాగర్ కాలువల కింద ఈసారి నీటి కొరతతో వరి సాగు బాగా తగ్గిపోయింది. గతంలో మాదిరి బోరుబావుల కింద మాత్రమే సాగులోకి వచ్చింది. డెల్టాలోనూ ఈసారి కొంత వరకు వరి సాగు విస్తీర్ణం తగ్గిందని వ్యవసాయ శాఖ అధికారుల లెక్కల బట్టి తెలుస్తుంది. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకుని బియ్యం ధరలు మరింత పెరుగుతాయని వ్యాపారులు అంచనా వేస్తున్నారు.

### పాత బియ్యం పేరుతో మోసం

పెరుగుతుండటంతో కొందరు వ్యాపారులు కొనుగోలుదారులను మోసం చేస్తున్నారు. ప్రజలు ఎక్కువగా పాత బియ్యం తినడానికి ఇష్టపడటంతో కొత్త బియ్యంలో కొంత పాత బియ్యం కలిపి మొత్తం పాత బియ్యం బస్తాలు అని అమ్మేస్తున్నారు. పాత, కొత్త బియ్యానికి కిలోకు రూ.5 వరకు తేడా ఉండటంతో కొందరు వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. మార్కెట్‌లో వివిధ బ్రాండ్ల పేరుతో విక్రయిస్తున్న బియ్యంలోనూ కల్తీలు జరుగుతున్నాయి. రేషన్ బియ్యం పాలిష్ చేసి కొన్ని సన్నరకాల బియ్యంలో కలిపి విక్రయిస్తున్నారు. మిల్లు నుంచి బియ్యం బస్తాలు కొనుగోలు చేసే వ్యాపారులు కొందరు తూకంలోనూ తేడా చేస్తున్నారు. మొత్తం మీద బియ్యం ధరలు పెరగడంతో మోసాలు సైతం పెరుగుతున్నందున కొనుగోలుదారులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## డాక్టర్ చదలవాడ అడుగుజాడల్లో పారిశుద్ధ్య కార్యక్రమం



**నరసరావుపేట మేజర్ న్యూస్ :-**

ఈరోజు నరసరావుపేట పట్టణంలో 1వ వార్డు చంద్రబాబు నాయుడు కాలనీ లో, నాయకులు, కార్యకర్తలు, సహకారంతో పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా కలవలలో పూడిక తీయుట. చెత్త తొలగించుట. టిడిపి, నాయకులు, కార్యకర్తలు, చదలవాడ అరవింద బాబు అడుగుజాడల్లో నడుస్తున్నారు. స్వచ్ఛ - నరసరావుపేట పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 1వార్డ్ చంద్రబాబు నాయుడు కాలనీ లో పారిశుద్ధ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు కాలువ లోని పూడిక తీసి మురుగు నీరు పారేలా చేశారు. రోడ్డుకి ఇరువైపులా ఉన్న గడ్డి,పిచ్చి మొక్కలను తొలగించారు. ఆ ప్రాంతంలోని రోడ్లను పరిశుభ్రం చేశారు. పట్టణంలో ఎవరి వీధి వారే కాలువల పూడిక తీసే లాగా ఎవరి విధి వారే శుభ్రం చేసుకునే లాగా అక్కడ ఉన్న అధికారులు, ప్రజలు. కలిసి శుభ్రం చేసుకోవాలని కోరుకుంటూ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని కోరుకుంటూ ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది.

## మండలంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ



దుగ్గిరాల,మేజర్ న్యూస్: దుగ్గిరాల మండల గ్రామాల్లో నీ లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన చెక్కులను స్థానిక నాయకులు మంగళవారం లబ్ధిదారుల వద్దకు వెళ్లి పంపిణీ చేశారు. రేవేంద్రపాడు గ్రామానికి చెందిన నూతక్కి విజయరావుకు లక్ష 84,189 రూపాయలు, పెనుమూలి గ్రామంలో షేక్ నాగులా. కు 65 వేల 270 రూపాయలు ,చింతలపూడి గ్రామము నకు చెందిన నల్ల నూకల వెంకట రామయ్యకు లక్ష 88,005 ,రూపాయలు ,శృంగారపురం గ్రామానికి చెందిన శృంగారపాటి మరియమ్మకు 62,466 రూపాయలు , ఈమని గ్రామానికి చెందిన బెల్లంకొండ శ్రీనివాస్ రావు 54,900 చిలువూరు గ్రామానికి చెందిన ఎం.నరేంద్రబాబుకు 59,909రూపాయల చెక్కులను అందజేశారు. ఆర్థిక సహాయం అందుకున్న లబ్ధిదారులు మంత్రి నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. చెక్కులు పంపిణీ చేసిన కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షురాలు కేసంనేని శ్రీ అనిత, సర్పంచులు కొండూరు సుధారాణి, తాడిబోయిన రామకృష్ణ, ఎంపీటీసీ కొప్పుల మధుబాబు, గ్రామ పార్టీ అధ్యక్షులు ఇంటూరి శ్రీనివాసరావు, పి. శ్రీనివాసరావు, వై.అంకమయ్య ,కాబోతు దేవదాసు ,జనసేన గ్రామ పార్టీ అధ్యక్షులు కోళ్ల వెంకటరమణ, మండల తెలుగు రైతు అధ్యక్షులు నందిపాటి జోగారావు, అంచే మారుతి, కే. కృష్ణ, ఏ. రవి చంద్, కేస0.నేని వాసు బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మజ్జిగ పంపిణీ

పెదకాకాని, మేజర్ న్యూస్ :

మండల కేంద్రమైన పెదకాకాని, టిడిపి కార్యాలయం వద్ద ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేసినట్లు ఆలపాటి సత్యనారాయణ తెలిపారు.గత కొన్ని సంవత్సరాల నుండి వేసవి కాలంలో ప్రయాణికుల సౌకర్యార్థం ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేసున్నట్లు తెలిపారు.



# వీర జవాన్ మురళి నాయక్ ఘననివాళులు

## పాల్గొన్న న్యాయవాదులు, అభ్యుదయ విజ్ఞాన సమితి సభ్యులు

సత్తెనపల్లి మేజర్ న్యూస్: బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారతదేశం కోసం ప్రాణాలు అర్పించిన వీర జవాన్ మురళీ నాయక్, దేశం కోసం అసువులు బాసిన ఇతర వీర జవాన్ల కు ఘన నివాళులు అర్పించారు. అధ్యక్షులు గంగూరి అజయ్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక అసోసియేషన్ హాల్లో వీర జవాన్ మురళీ నాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గంగూరి అజయ్ కుమార్ మాట్లాడుతూ భారతదేశ ప్రజల హృదయాల్లో చిర స్థాయిగా నిలిచే మురళీ నాయక్ దేశం కోసం తాను అర్పించిన ప్రాణాలు వెలకట్టలేని వన్నారు. సీనియర్ న్యాయవాదులు దాసరి జ్ఞాన్ రాజ్ పాల్, పూజల వెంకట కోటయ్య, కళ్ళం వీర భాస్కరరెడ్డి, సయ్యద్ అబ్దుల్ రహీమ్, బత్తిన శ్రీనివాసబాబు, జొన్నలగడ్డ విజయ్ కుమార్, దివ్వెల శ్రీనివాసరావు లు మాట్లాడారు. అందరు రెండు నిమిషాలు అసువులు బాసిన వీర జవాన్ల



ఆత్మకు శాంతి కలగాలని మౌనం పాటిం చారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు చిన్నం మణిబాబు, బుర్రి సైదయ్య, కొల్లా వెంకటేశ్వరరావు, మద్దినేని వెంకట చలపతి రావు, గుజ్జర్లపూడి సురేష్, తిరుమల, నరిశేటి వేణుగోపాల్, చావా బాబురావు, గంటా వెంకట శివ, అనుమోలు జయరాం పాల్గొన్నారు.

**అభ్యుదయ విజ్ఞాన సమితి ఆధ్వర్యంలో..**

సత్తెనపల్లి పట్టణం, గాంధీ చౌక్ లో ఉన్న గాంధీ బొమ్మల వద్ద అభ్యుదయ విజ్ఞాన సమితి అద్యక్షులు మాడా మల్లికార్జునరావు ఆద్వర్యంలో ఇటీవల పాకిస్తాన్ తో భారత్ కు జరిగిన యుద్ధం లో వీర మరణం పొందిన భరతమాత ముద్దు బిడ్డ వీర జవాన్ మురళీ నాయక్, దేశం కోసం అసువులు బాసిన వీర జవాన్ల కు ఘన నివాళులు అర్పించారు. వీరి పవిత్ర ఆత్మలకు సద్గతులు కలగాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. భారత్ మాతాకు జై... మాతరం..మాతరం..వందేమాతరం.. జోహార్ వీర జవాన్లు....జోహార్ అని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో అభ్యుదయ విజ్ఞాన సమితి అద్యక్షులు మాడా మల్లికార్జునరావు, న్యాయవాదులు మారూరి లింగారెడ్డి, దివ్వెల శ్రీనివాసరావు, కునాగు బుజ్జి, మద్ది భాస్కర్, కొత్తూరి విశ్వేశ్వరరావు, మైసూరు మేస్త్రీ, ఖాజావలి, పిల్లుట్ల ఆంజనేయులు, నాసరయ్య, దేవతి సుబ్బారావు, ఆత్మకూరి హరనాద్, బచ్చు రామ సుబ్బారావు, తిరుమలరావు, జాకీర్, వాకమళ్ళ చెంచిరెడ్డి, మారెళ్ళ స్వామి, చేపూరి వెంకటేశ్వర్లు, పెరుమాళ్ళ పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.



## వైభవంగా వైశాఖ పౌర్ణమి 42వ గరుడ వాహనసేవ..



సత్తెనపల్లి, మేజర్ న్యూస్: పట్టణం, రైల్వేస్టేషన్ రోడ్డులో ఉన్న శ్రీవారి ఆలయంలో వైభవంగా వైశాఖ మాస పౌర్ణమి పురస్కరించుకొని శ్రీవారికి స్నపన తిరుమంజనం శోభాయమా నంగా జరిగింది. విశేషంగా 51కేజీల మల్లెలతో మూల మూర్తులకు పుష్పభిషేకం, శ్రీ మహాలక్ష్మి అమ్మ వారికి కుంకుమ పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీమాన్ శ్రీ శ్యాము ఆచార్య రామానుజ స్వామి గరుడల్వార్ మండపంలో వేంచేసి ఉన్న గరుడల్వార్ మూర్తికి పూజలు నిర్వహించి, అనంతరం సర్వాలంకార భూషితుడైన శ్రీవారికి అత్యంత ఇష్టమైన, శక్తివంత మైన గరుడ వాహనంపై పుర విధులలో దర్శనమిస్తూ భక్తులకు అభయప్రదానం చేశారు. ఏకాంత సేవ కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గరుడ ముద్ద, తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ఆలయ ధర్మకర్తలు, శ్రీవారి సేవా సమాజం ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# అనాధ శవానికి అంత్యక్రియలు




**వినుకొండ మేజర్ న్యూస్:**

యాచకుడికి అంతక్రియలు చేసిన మానవ సేవా సమితి.వినుకొండ అనాధ శవాలకు అన్ని వారై సాంప్రదాయ బద్దంగా అంతక్రియలు చేస్తూ మానవ సేవా సమితి సభ్యులు మానవత్వం చాటుకుంటున్నారు. వినుకొండ పట్టణంలో ఎన్నో ఏళ్లగా యాక్షిస్తూ జీవిస్తున్న ఓ అనాధ వృద్ధుడు ఆదివారం వడదెబ్బకు గురై శివయ్య స్తూపం సెంటర్ లో సొమ్మసిల్లి అపస్మారక స్థితిలో పడిపోయారు. యాచకుడి పరిస్థితిని గుర్తించిన మానవ సేవా సమితి అధ్యక్షులు పివి సురేష్ బాబు స్పందించారు. సమస్త సభ్యులను వెంటనే పిలిపించుకొని ఆ వృద్ధ యాచకుడిని ఆస్పత్రికి తరలించి వైద్యం చేయించారు. చికిత్స పొందుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం ఉదయం మృతి చెందాడు. ఎవరూ లేని అనాధ యాచకుడికి దహన సంస్కారాలు చేసేందుకు సభ్యులందరూ ముందుకు వచ్చారు. అంతక్రియలకు అవసరమైన డబ్బులు సభ్యులంతా కలసి చందా వేసుకొని సంప్రదాయబద్ధంగా దహన సంస్కారం చేసి వారి మానవత్వాన్ని చాటుకున్నారు. కరోనా సమయంలో ఎంతోమంది అనాధ శవాలకు అంతక్రియలు చేసి వారు మానవత్వాన్ని చాటుకుని ప్రజల అభినందనలు అందుకున్నారు. శవం- శివంతో సమానమని భావించిన మానవ సేవా సమితి సభ్యులు అనాధ శవాలకు అంతక్రియలు చేస్తున్నారు. మానవ సేవా సమితి సభ్యులు మానవతా దృక్పథంతో చేస్తున్న సేవలకు ప్రజలు అభివాదం చేస్తున్నారు. కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి చామర్తి భవాని శంకర్, సభ్యులు నాగార్జున ( డీజే ), జాబీర్, శ్రావణ కుమార్ ( బన్నీ) తదితరులు పాల్గొన్నారు.

# త్వరలోనే వినుకొండకు డయాలసిస్ కేంద్రం
## : చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

**వినుకొండ మేజర్ న్యూస్**

రోటరీ క్లబ్ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన జీవీ, మక్కెన, ఎరిక్షన్‌బాబు, ఆర్డీవో త్వరలోనే వినుకొండకు డయాలసిస్ కేంద్రం వస్తుందని, రోటరీ క్లబ్ సహకారంతోనే అది నెరవేరుతుందన్నారు చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. ఈ ప్రతిపాదనకు సంబంధించి ప్రభుత్వం తరపున కూడా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, డయాలసిస్ కేంద్రానికి అవసరమైన స్థలాన్ని ప్రభుత్వ వైపు నుంచి కేటాయిస్తామని, రోటరీ క్లబ్ సభ్యులు నిధుల సమీకరణలో నిమగ్నం కావాలని సూచించారు. వినుకొండ ప్రాంతానికి డయాలసిస్ కేంద్రం అవసరం ఎంతో ఉందని, ఈ కార్యక్రమాన్ని సాధ్యమైనంత వేగంగా పూర్తి చేద్దామన్నారు. వినుకొండ పట్టణంలోని గంగినేని కల్యాణ మండపంలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో కాటూరి వైద్య కళాశాల సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య పరీక్షల శిబిరాన్ని ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ప్రారంభించారు. ఈ సందర్భంగా జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ అన్ని విభాగాల్లో నిపుణులైన వైద్యుల బృందం సహాయంతో వివిధ రకాల అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి ఉచితంగా వైద్య ఆరోగ్య పరీక్షలు, చికిత్సలు నిర్వహించడం అభినందనీయమన్నారు. వైద్య ఆరోగ్య శిబిరంలో సేవలు అందించిన వైద్యులు, రోటరీ క్లబ్ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. కోట్ల రూపాయల



విలువైన ఎంఎంహెచ్ మొబైల్ వ్యాన్ ప్రజల ఆరోగ్యాన్ని పరీక్షించడానికి ఎన్నో విధాల ఉపయోగపడుతుందన్నారు. ఆ వాహనంలో అత్యాధునికమైన స్కానింగ్, ఇతర యంత్ర పరికరాలు కూడా ఉన్నాయని చెప్పారు. మండల కేంద్రాల్లో కూడా ఇలాంటి శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు సేవలు అందించాలని కోరుతున్నట్లు తెలిపారు. వినుకొండలో రోటరీ క్లబ్ చాలా క్రియాశీలకంగా ఉందని, సభ్యులు కూడా సేవాభావంతో ముందుకెళ్తున్నారని కొనియాడారు. చాలాచోట్ల వైద్య శిబిరాలు, సేవా కార్యక్రమాలను చాలా చక్కగా చేపడుతున్నారని జీవీ ఆంజనేయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీడీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, తెలుగుదేశం పార్టీ యర్రగొండపాలెం ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు, ఆర్డీవో మధులత, కూటమి నాయకులు, వైద్య సిబ్బంది, రోటరీ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## మద్యం షాపులపై ఆకస్మితిక తనిఖీలు నిర్వహించిన ఎక్సైంజ్ సీఐ

ఈపూరు, మేజర్ న్యూస్ :ఈ రోజు ఈపూర్ ప్రోహిబిషన్ ఎక్సైజు స్టేషన్ పరిధిలో వున్న మద్యం దుకాణాలలో ఆకస్మిక తనిఖీలలో భాగంగా రొంపిచర్ల మండలం, విప్పర్ల రెడ్డిపాలెం గ్రామంలోని తిరుమల వైన్స్ ను ఆకస్మికం గా తనిఖీ చేసి, ఇన్స్పెక్షన్ చేయడం జరిగింది మరియు రసాయనిక పరీక్ష కు పంపి పరిశీలించు నిమిత్తం విస్కీ మద్యం సీసా కు సీలు వేసి సేకరించడం జరిగింది.దీనికి ముందుగా సదరు మద్యం దుకాణం లోని మద్యం ధరలను నిర్ధారించుకొనుటకు మద్యపాన విని యోగదారుల ద్వారా డెకాయ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఈపూరు ప్రోహిబిషన్ మరియు ఎక్సైజు ఇన్స్పెక్టర్ డి. వెంకటేశ్వర్లు, మాట్లాడుతూ మద్యం దుకాణదారులు ప్రభుత్వ నిబంధనలను తప్పక పాటించాలని, లేని యడల చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని తెలిపారు. అలాగే



బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం నేరం అని తెలిపారు. ఈపూరు ప్రోహిబిషన్ మరియు ఎక్సైజు సర్కిల్ పరిధి లో నాటు సారాయి, అక్రమ మద్యం, మాధక ద్రవ్యాలు మొదలగు నేరముల గురించి ఎలాంటి సమాచారం వున్నా తెలుపగలరు, వివరాలు గొప్యంగా ఉంచడం జరుగుతుంది.

## ఐదు లక్షల రూపాయల చెక్కులను పంపిణీ చేసిన కన్నా



సత్తెనపల్లి, మేజర్ న్యూస్: ప్రమాదవశాత్తు మృతి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కుటుంబా లైన సత్తెనపల్లి రూరల్ మండలం, రెంటపాళ్ళ గ్రామానికి చెందిన కొల్లి లక్ష్మయ్య, నకరికల్లు గ్రామానికి చెందిన సూర్తని ఏడుకొండలు కుటుం బాలకు ఐదు లక్షల రూపాయల చెక్కులను కన్నా లక్ష్మి నారాయణ సోమవారం పంపిణీ చేశారు. మృతులకు తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ఉండడంతో టిడిపి ద్వారా మంజూరైన ఐదు లక్షల రూపాయల చెక్కును మృతుల కుటుంబాలకు అందజే శారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కలిగిన ప్రతి కార్యకర్త కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని కన్నా స్పష్టం చేశారు. కార్యకర్తల సంక్షేమం కోసం పని చేస్తున్న ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని, వారికి అండగా నిలిచేందుకు బీమా సౌకర్యాన్ని కల్పించిందని ఆయన చెప్పారు. మృతుల కుటుంబాలకు సహాయం అందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కన్నా కృతజ్ఞతలు తెలిపారు.

## 15వ తేదీన గురజాల నియోజకవర్గ ప్రజా సమస్యల పరిష్కార వేదిక



పిడుగురాళ్ళ మేజర్ న్యూస్: పట్టణంలోని మన్నెం పుల్లారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 15 వ తేదీన గురువారం గురజాల నియోజకవర్గ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ పర్వతనేని శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమమునకు నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, గురజాల నియోజకవర్గ శాసన సభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమం ఉదయం పది గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు మన్నెం పుల్లారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు,అనంతరం రెండున్నర గంటల నుండి సాయంత్రం ఆరు గంటల వరకు మార్కెట్ యార్డ్ నందు సమీక్ష సమావేశంజరుగుతుం దన్నారు. లబ్ధిదారులు సమస్యలను పరిష్కరించుటకు జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్ డిఆర్ఓ, అన్ని శాఖల అధికారులు పాల్గొనుచున్నట్లు తెలిపారు. పిడుగురాళ్ల పట్టణ ప్రజలు ఈ అవకాశమును సద్వినియోగం చేసుకొని భూ సమస్యలను, రేషన్ కార్డ్ సమస్యలు, పెన్షన్, ఇతర సమస్యలను అధికారులు దృష్టికి తీసుకుని వచ్చిపరిష్కరించుకోవలసిందిగా కమిషనర్ శ్రీధర్ కోరారు.

# అవుట్ ఫాల్ డ్రైన్ పై ఆక్రమణలు తొలగించండి

## పట్టణ ప్రణాళిక అధికారులకు కమిషనర్ ఆదేశాలు

**గుంటూరు నగర పాలక సంస్థ,మేజర్ న్యూస్ :**

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని ప్రధాన అవుట్ ఫాల్ డ్రైన్ నగరం నుండి వెళ్లే మొండి గేటు నుండి జాతీయ రహదారి వరకు డ్రైన్ ని సమగ్రంగా సర్వే చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు పట్టణ ప్రణాళిక అధికారులకు స్పష్టం చేశారు. మంగళవారం కమిషనర్ పాత గుంటూరు మొండిగేటు, బాలాజీ నగర్, వెహికిల్ షెడ్ తదితర ప్రాంతాల్లో పర్యటించి సంబందిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మొండిగేటు దగ్గర నుండే నగరంలోని అధిక శాతం డ్రైనేజీ అవుట్ సైడ్ కి వెళుతుందని, సదరు ప్రాంతంలో కొంత ఆక్రమణలకు గురి అయినట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. జాతీయ రహదారి నుండి మొండి గేటు వరకు సమగ్ర సర్వే చేసి, ఆక్రమణలు గుర్తిస్తే తొలగించాలని పట్టణ ప్రణాళిక అధి కారులను ఆదేశించారు. అలాగే తొలుత సదరు ప్రాంతంలో అనధికార కల్వర్ట్ లను తొలగించాలన్నారు. బాలాజీ నగర్, పాత బస్టాండ్ ప్రాంతాల్లో పారిశుధ్య పనులను పరిశీలించి, డోర్ టు డోర్ చెత్త సేకరణ నూరు శాతం జరగాలని, మధ్యాహ్నం డ్రైన్లను శుభ్రం చేయాలని ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. అనంతరం జిఎంసి వెహికిల్ షెడ్ ని పరిశీలించి, మరమత్తుకు గురైన ఏ వాహనం అయినా 2 రోజులలో మరమత్తు పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. నూతన వాహనాలు రిపేర్ వస్తే సంబంధించిన ఏజన్సీతో సంప్రదించి నిర్దేశిత సమయంలో చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ప్రతి రోజు షెడ్ నుండి రన్నింగ్ లోని వాహనాలు, రిపేర్ కి వచ్చిన వాహనాలపై నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. పర్యటనలో ఈఈ సుందర్రామిరెడ్డి, డిఈఈ సతీష్, ఏఈలు, టిపిఎస్ లు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.



# భక్తులకు మెరుగైన సేవలందించాలి

## -గుంటూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు

**మంగళగిరి, మేజర్ న్యూస్:**



ఇటీవల నూతనంగా నియమితులైన స్థానిక శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి వారి దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్, సభ్యులను సోమవారం రాత్రి ఎంఎంకె స్టేడియం ఆవరణలో టీడీపీ నేత కొత్తపల్లి శ్రీనివాసరావు అండ్ ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు టీడీపీ నాయకులు విన్నకోట శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ గుంటూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, ఏపీఎంఎస్ఐడీసీ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి ఆకుల జయసత్య పాల్గొన్నారు. సభలో అతిథులు చైర్మన్ బోగి కోటేశ్వరరావు, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు సుఖమంచి గిరిబాబు, తిరుమల శెట్టి మురళీకృష్ణలను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా పోతినేని మాట్లాడారు. ట్రస్ట్ బోర్డు అందరిని కలుపుకొని శివాలయంను అభివృద్ధి చేసి, రాష్ట్రంలో ప్రముఖ శివాలయంగా గుర్తింపు తీసుకురావాలన్నారు. భక్తులకు మెరుగైన సేవలు అందించాలన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమం వైపు పరిగెడుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ ను కూటమి ప్రభుత్వం ప్రపంచ పటంలో మెరుగైన స్థానంలో నిలబెట్టబోతుందన్నారు. రాష్ట్రంతో పాటు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో దేశంలోనే మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దడానికి మంత్రి లోకేష్ ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తున్నారన్నారు. టీడీపీ నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్న పోతినేని, ఆకుల జయసత్యలకు కూడా మంచి నామినేటెడ్ పోస్ట్ లు వరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు చీకుల వెంకటేశ్వరరావు, మునగపాటి మారుతీరావు, షేక్ హుస్సేన్, రేఖా సుధాకర్ గౌడ్, మంగళగిరి రోటరీ క్లబ్ అధ్యక్షులు గాజుల శ్రీనివాసరావు, స్టేడియం డోనర్స్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చుట్టుగుంట చెరువు అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలి

## అధికారులను ఆదేశించిన నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర

**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :**



ఏ.టి అగ్రహారం రోడ్డు విస్తరణ, చుట్టుగుంట చెరువు అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయటానికి ఇంజనీరింగ్, పట్టణ ప్రణాళిక అధికారులు సమన్వయంతో ప్రజాప్రతినిధుల సహకారంతో చర్యలు తీసుకోవాలని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర ఆదేశించారు. మంగళవారం నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, అధికారులతో కలిసి చుట్టుగుంట చెరువు దగ్గర నుండి కంకరగుంట ఆర్.యు.బి వరకు జరుగుతున్న విస్తరణ, అభివృద్ధి పనులు పరిశీలించి, సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ తొలుత చుట్టుగుంట చెరువు, వాకింగ్ ట్రాక్ లో జరుగుతున్న అభివృద్ధి పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకొని నేరుగా పరిశీలించి మాట్లాడుతూ అభివృద్ధి పనులు సుదీర్ఘ కాలం కొనసాగితే ప్రజలు ఇబ్బందులు పడతారని, కనుక పనుల వేగవంతంకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఏ.టి అగ్రహారం రోడ్డు విస్తీర్ణం మాస్టర్ ప్లాన్ మేరకే జరగాలన్నారు. విస్తరణ పూర్తైన ప్రాంతాలలో తక్షణమే డ్రైన్, రోడ్డు, సెంట్రల్ డివైడర్ నిర్మాణం చేపట్టాలన్నారు. కోర్టు కేసుల వలన విస్తరణ నిలిచిన ప్రాంతాలలో స్థానిక కార్పొరేటర్ల సహకారంతో మాట్లాడి, విస్తరణ జరిగేలా కృషి చేయాలన్నారు. కమిషనర్ మాట్లాడుతూ, ఏ.టి అగ్రహారం విస్తరణ పనులు జరిగిన ప్రాంతంలో రోడ్డుల నిర్మాణానికి కాంట్రాక్టర్ పనులు చేసేలా ఇంజనీరింగ్ అధికారులు బాధ్యత తీసుకోవాలన్నారు. విస్తరణకు అంగీకారం తెలిపిన భవనాలను తొలగించటం, డ్రైన్, సెంట్రల్ డివైడర్ నిర్మాణానికి మార్కింగ్ పట్టణ ప్రణాళిక అధికారులు పూర్తి చేయాలన్నారు. కంకరగుంట ఆర్.యు.బి దగ్గర చేపట్టిన విస్తరణ పనులను వేగంగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని డి.ఈ.ఈ ని ఆదేశించారు. విస్తరణలో ప్రభావితమైన భవనాలకు నష్టపరిహారం, స్థలాలకు టి.డి.ఆర్ బాండ్లు వేగంగా అందించుటకు చర్యలు తీసుకోవాలని సిటీ ప్లానర్ ను ఆదేశించారు. పర్యటనలో యస్.ఈ నాగామల్లేశ్వర రావు, సిటీ ప్లానర్ రాంబాబు, సి.యం.ఓ.హెచ్ డాక్టర్ అమృతం, ఈ.ఈ కోటేశ్వర రావు, డి.సి.పి సూరజ్ కుమార్, కార్పొరేటర్లు ఈరంటి వరప్రసాద్, అడకా పద్మావతి, అచ్చాల వెంకట రెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్లను రద్దు చేయాలి

**తాడేపల్లి, మేజర్ న్యూస్:**



కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దుర్మార్గంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని గుంటూరు జిల్లా ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె లక్ష్మి డిమాండ్ చేశారు. మంగళవారం రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని ప్రకాష్ నగర్ లోని అర్బన్ హెల్త్ సెంటర్ వద్ద డిమాండ్స్ ఉన్న బ్యాడ్జీలను పెట్టుకొని విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ కనీస వేతనాలు చెల్లించాలని కోరారు. కమ్యూనిటీ హెల్త్ వర్కర్లను ఆశా వర్కర్లుగా గుర్తించాలని అధికారులకు విన్నవించారు. ఒప్పంద జీవోలను వెంటనే అమలుపరచాలని డిమాండ్ చేశారు. ఆశ వర్కర్లకు సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని కోరారు. పిహెచ్సిలో మీటింగ్ జరిగే సందర్భంగా టి ఏ లు, డిఏలు ఇవ్వాలని కోరారు. ఆశలకు సంబంధం లేని పనులు చేయించవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆశాలు రేణుక, సుగుణ, విశ్రాంతమ్మ, బేబీ, క రుణ, విజయలక్ష్మి, విజయ్ శ్రీ, కెన్యా జ్యోతి , ఆశాజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# 20న జరిగే సమ్మెకు పిలుపు

**తెనాలి, మేజర్ న్యూస్ :**



ఈ నెల 20న జరిగే దేశ వ్యాపిత సమ్మెలో ఉపాధి హామీ కూలీలు కూడా పాల్గొనాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివ సాంబిరెడ్డి తెలిపారు. మంగళవారం తెనాలి రూరల్ గ్రామం గుడివాడలో ఉపాధి పనులు జరుగుతున్న పని ప్రదేశంలో కూలీలతో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్ అమలు జరిపితే సంఘం పెట్టుకునే హక్కును కార్మిక వర్గం కోల్పోతుందని చెప్పారు. కార్మిక వర్గం సమ్మెకు రైతు కవులు రైతు వ్యవసాయ కార్మిక సంఘాలు గ్రామీణ హర్తాల్ కు పిలుపునిచ్చిందని తెలిపారు గతంలో ఉపాధి కూలీలకు సమ్మర్ అలవెన్స్ మజ్జిగ మంచినీరు మెడికల్ కిట్టు వంటివి ప్రభుత్వం అందుబాటులో ఉంచేదని పేర్కొన్నారు ప్రస్తుతం మోడీ ప్రభుత్వం వాటిని రద్దు చేసిందని ఆయన తెలిపారు. కనుక కార్మిక వర్గం మద్దతుగా ఉపాధి కూలీలు కూడా సమ్మెలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు.

# శ్రీ భావన్నారాయణ స్వామి వారి ప్రత్యేక పూజల్లో ప్రభుత్వ చీఫ్ విప్ జీవి దంపతులు

**ఈపూరు, మేజర్ న్యూస్:**



వినుకొండ నియోజకవర్గం ఈపూరు మండలం, ఇనిమేళ్ళ గ్రామంలో వేంచేసి యున్న భావన్నారాయణ స్వామి వారి తిరుణాళ్ళ సందర్భంగా ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు, లీలావతి దంపతులు సోమవారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులయ్యారు. స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలో నిత్య అన్నదాన పథకానికి రూ.లక్ష విరాళం

**పెదకాకాని మేజర్ న్యూస్ :**



మండలం పరిధిలోని తక్కెళ్ళపాడు వాస్తవ్యులు బైరపనేని జయమ్మ జ్ఞాపకార్థం వారి భర్త బైరపనేని నరసింహారావు వారి కుమారులు సీతారామయ్య, మల్లికార్జున రావులు మంగళవారం దేవస్థాన నిత్య అన్నదాన పథకమునకు రూ. లక్ష విరాళం అందించినట్లు ఆలయ ఉప కమిషనర్ గోగినేని లీలా కుమార్ తెలిపారు. అనంతరం దాతలకు ప్రత్యేక దర్శనం, వేద ఆశీర్వచనం చేయించి శ్రీ స్వామివారి శేష వస్త్రం లతో సత్కరించి చిత్రపటం, శ్రీ స్వామివారి ప్రసాదాలను అందజేశారు. ఆలయ అభివృద్ధికి, నిత్య అన్నదాన పథకమునకు భక్తులు విరివిగా విరాళము సమర్పించి ఆలయ అభివృద్ధికి సహకరించవలసిందిగా భక్తులకు విజ్ఞప్తి చేశారు.




# బాల్యం బందిఖాన కాకూడదు

**తుళ్ళూరు మేజర్ న్యూస్ :**

బాల బాలికల రక్షణ అభివృద్దే మా ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశ్యం అని గుడ్ షెఫర్డ్ సంస్థ ప్రతినిధి అత్తోట పోతురాజు అన్నారు. తుళ్ళూరుమండలం దొండ పాడు గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో మంగళవారం బాలల పార్లమెంటు నిర్మాణం విధులు విధానాలపై బాలల రక్షణ కమిటీ సభ్యులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గుడ్ షెఫర్డ్ సంస్థ ప్రతినిధి అత్తోట పోతురాజు మాట్లా డుతూ పిల్లలలో నాయకత్వ లక్షణాలు పెంపొందించడంతోపాటు వారి హక్కుల పై అవగాహన కల్పించటం చాలా ముఖ్యం అన్నారు. సమాజం లో భాల బాలికలు కలిసి కూర్చొని వారికి ఎదురయ్యే సమస్యల చర్చా వేదిక ఈ బాలల పార్లమెంట్ అని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు పిల్లల ఉచిత హెల్ప్ లైన్ నంబర్స్ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సిబ్బంది జే ఇస్రాయెల్, మంగళగిరి మండల కమ్యూనిటీ ఫెసిలిటేటర్ ఎన్ నాగమణి , పెదకాకాని మండలం కమ్యూనిటీ ఫెసిలిటేటర్ బి. విజయ లక్ష్మి, అంగన్ వాడి టీచర్స్ శిరోమణి, స్వర్ణలత, సచివాలయం డిజిటల్ అసిస్టెంట్ అనూష, ఏ ఎన్ ఎం మీనాక్షి, ఆషా వర్కర్స్ దీపిక నాగరాణి గ్రామ పెద్దలు కిషోర్ బాలికలు పాల్గొన్నారు.

# చలివేంద్రం దగ్ధం

**తాడేపల్లి, మేజర్ న్యూస్:**

ఉండవల్లి సెంటర్లో ఏర్పాటు చేసిన వేసవి చలివేంద్రాన్ని సోమవారం అర్ధరాత్రి దాటిన తర్వాత గుర్తుతెలియని దుండగులు తగులబెట్టారు. ఆ సమయంలో రోడ్డు మీద ప్రయాణించేవారు ఏం జరుగుతుందో అర్థం కాక భయాందోళనకు గురయ్యారు. తెలిసినవారు చలివేంద్రం ఏర్పాటు చేసిన నిర్వాహకులకు సమాచారాన్ని అందించారు. దారిని పోయే ప్రజల దాహార్తిని తీర్చే చలివేంద్రాన్ని తగలబెట్టడం పట్ల స్థానికులు ఆగ్రహ వ్యక్తం చేస్తున్నారు.



## ఘనంగా శ్రీ భక్తాంజనేయ స్వామి గ్రామోత్సవం



**మంగళగిరి, మేజర్ న్యూస్:**

మంగళగిరి –తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి యర్రబాలెంలో వేంచేసియున్న శ్రీ భక్తాంజనేయ స్వామి వారి విగ్రహ, జీవ,ధ్వజ, విమాన శిఖర ప్రతిష్టా మహోత్సవంలో భాగంగా సోమవారం రాత్రి స్వామివారి గ్రామోత్సవం ఘనంగా నిర్వహించారు. అంతక ముందు ఉదయం ఏడు గంటలకు విష్వక్సేనారాధనం, పుణ్యాహం, ప్రాతస్సవనం, చతుర్ధశ కలశ స్నపన, క్షీరాధివాసం అధివాసాంగ హెూమం, కుంభాభి మర్మనం, ఉక్త హెూమాదులు, నివేదన, హారతి పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. సాయంత్రం నాలుగు గంటలకు శ్రీ భక్తాంజనేయ స్వామి వారిని ట్రాక్టర్ పై అధిష్టింపజేసి పుర వీధుల్లో గ్రామోత్సవం నిర్వహించారు. ఆయా కూడళ్లలో భక్తులు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు స్వామి వారికి సాయం సవనం, కుంభాభి మర్మనం, మూలమన్త్ర హెూమాదులు, సర్వ దైవత్య హెూమం, మహర్షి వేదన హారతి పూజలు నిర్వహించి అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన దంపతులకు నివాళులర్పించిన తెలుగు యువత నేత కుర్రి శివారెడ్డి



వెల్దుర్తి, మేజర్ న్యూస్ : మాచర్ల నియోజకవర్గంలోని వెల్దుర్తి మండలం దావుపల్లి తండాకు చెందిన జొన్నగిరి రామాంజి మరియు అంకమ్మ దంపతులు జీవనోపాధి కోసం కూలీ పనులకు వెళ్లిన సమయంలో విషాద సంఘటన ఎదురైంది. బొప్పాయి కాయలు కోసే పనుల నిమిత్తం వెళ్లిన ఈ దంపతులు, తిరుగు ప్రయాణంలో విను కొండ నియోజకవర్గంలోని శివాపురం సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన తాలూకు వార్త తెలియగానే స్థానికంగా విషాద చాయలు అలముకున్నాయి. బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ కుర్రి శివారెడ్డి అక్కడికి చేరుకున్నారు. మృతదేహాలకు పుష్పాంజలి అర్పించిన ఆయన, కుటుంబ సభ్యులను ధైర్యపరిచారు. కూలీ పనులకు వెళ్లిన వారు నిర్భాగ్యంగా ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని తెలిపారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం తగిన సాయం అందించాలని కోరుతూ ఆయన అధికారులను విజ్ఞప్తి చేశారు. గ్రామస్థులు, యువత సంఘటితంగా ఆ కుటుంబానికి అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు.

## భారత్ సైనికులకు మద్దతుగా నమాజ్ ప్రార్థనలు

**మంగళగిరి, మేజర్ న్యూస్:**

జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు భారత్ కు పాకిస్తాన్ కు జరుగుతున్న యుద్ధంలో మన భారత సైనికులకు దైవ బలం కలగాలని, వీరమరణం పొందిన మన సైనికుల ఆత్మలకు శాంతి కలగాలని జనసేన పార్టీ ముస్లిం సోదరులు మౌలానా మస్తాన్ సాబ్ నజ్వీ నేతృత్వంలో మంగళగిరి బైపాస్ రోడ్ లోని ఆర్ఆర్ ఆర్ కన్వెన్షన్ హాల్ ఆవరణలో మంగళవారం మధ్యాహ్నం “ జొహార్ నమాజ్ దువా “కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ముఖ్య ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీసెస్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఏపీఎంఎస్ఐడీసీ) చైర్మన్, జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉగ్రవాదం వేరు ముస్లిం సమాజం వేరని, గతంలో ఈ విషయాన్ని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించారని గుర్తు చేశారు. అయితే కొందరు వైసీపీ నేతలు డిప్యూటీ సీఎం వ్యాఖ్యలను వక్రీకరించటం దారుణమన్నారు. భారత్ కోసం ప్రాణాలర్పించేందుకు పాకిస్తాన్ టెర్రరిస్టుల ప్రాణాలు తీసేందుకు జనసైనికులు సిద్ధమని ప్రకటించారు. సరిహద్దుల్లో యుద్ధం చేసేవారికి దైవబలం చేకూరాలని పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మంగళగిరిలో ప్రత్యేక ప్రార్థనల కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చెప్పారు. అమాయకుల ప్రాణాలను తీస్తున్న టెర్రరిస్టులకు ఇస్లాం మతం పేరెత్తె అర్హత కూడా లేదని అన్నారు. ప్రజలపై ఉగ్రవాదుల చర్యలు సిగ్గుచేటని అన్నారు. భారతదేశంలో నివసించే ప్రతి ఒక్కరూ భారతీయులేనని తెలిపారు. ఈ



కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ మిర్జా ఆబిద్ హుస్సేన్ బేగ్, ఆంధ్రప్రదేశ్ వక్ఫ్ బోర్డ్ డైరెక్టర్ ఇస్మాయిల్ బేగ్, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి షేక్ నయూబ్ కమాల్, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ జిలాని, ఆంధ్రప్రదేశ్ పద్మశాలి వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పర్వతం మధుసూదన్ రావు, గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు అడపా మాణిక్యాలరావు, గుంటూరు జిల్లా సంయుక్త కార్యదర్శి బడే కోమలి, ఎంటీఎంసీ అధ్యక్షులు మునగపాటి వెంకట మారుతిరావు, తాడేపల్లి మండల అధ్యక్షులు సామల నాగేశ్వరావు, దుగ్గిరాల మండల అధ్యక్షులు పసుపులేటి శ్రీనివాసరావు, జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ సీనియర్ నాయకులు తిరుమలశెట్టి కొండలరావు, గంజి చిరంజీవి, దాసరి శివ నాగేంద్ర, చిట్టెం అవినాష్, ఎంటీఎంసీ ఉపాధ్యక్షులు సాధు చంద్రశేఖర్, కార్యదర్శి తిరుమలశెట్టి మురళీకృష్ణ, ఎంటీఎంసీ కార్యదర్శి బళ్ల ఉమామహేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

## చేయి చేయి కలుపుదాం అభివృద్ధికి బాటలు వేద్దాం

**దుగ్గిరాల,మేజర్ న్యూస్:** ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ పిల్లల భవిష్యత్తుని తీర్చిదిద్దుతూ మరోవైపు పనిచేస్తున్న పాఠశాలను అభివృద్ధి పథంలో నడిపించేందుకు ఉపాధ్యాయులు బృందం చేయి చేయి కలిపి పాఠశాల అభివృద్ధికి బాటలో వేయడాన్ని పలువురు అభినంది స్తున్నారు. దుగ్గిరాల మండల పరిధిలోని దుగ్గిరాల బాలికల పాఠశాలలో భవనం శిథిలావస్థితి చేరిన నేపథ్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్.శోభాదేవి స్పందించి పాఠశాల అభివృద్ధికి బాటలో వేసేందుకు నడుం బిగించారు. అడిగిం దే తడవుగా ఉపాధ్యాయుల బృందం చేయి చేయి కలుపుతూ పాఠశాల. శిథిలావస్థకు చేరిన భవనం మరమ్మ త్తులు కోసం వేలాది రూపాయలను హెచ్చించి పనులకు శ్రీకారం చుట్టారు. పాఠశాలలో కనీస సౌకర్యాలు లేక సతమతమవుతున్న తరుణంలో, పాఠశా లలో పనిచేస్తున్న ఉపాధ్యాయులబృందం కనీస అవసరాలను గుర్తించి, బల్లలు కుర్చీలు తో పాటు పిల్లల్లో చదువుకోవాలనే తపనతో మంచి మార్కులు సాధించే విద్యార్థులను గుర్తించి



పెన్నులు, పుస్తకాలుతో పాటు పలు రకాల.నగదు బహుమతు లను అందించడం గొప్ప విషయం. పిల్లల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని గుర్తించేందుకు వివిధ రకాల పరీక్షలను నిర్వహిస్తూ, జిల్లా స్థాయిలోనే గాక రాష్ట్ర స్థాయిలో దుగ్గిరాల బాలికల పాఠశాల ఉండే విధంగా పిల్లలను తీర్చి దిద్దేందుకు ఉపాధ్యాయుల సమిష్టి కృషి ఎంతో దాగి ఉంది.

## పపంచస్థాయి పర్యాటక కేంద్రంగా కొండవీడు మాజీమంత్రి పత్తిపాటి

- గొప్ప సాంస్కృతిక వారసత్వ సంపదైన కొండవీడుకోటను జాతీయ వారసత్వ సర్క్యూట్ లో చేర్చాలి : ప్రత్తిపాటి

- జాతీయ అంతర్జాతీయ పర్యాటకుల ఆకర్షణే ధ్యేయంగా కోటకు ఇన్ క్రెడిబుల్ ఇండియా, దేఖో అప్నా దేశ్ విభాగాల్లో మంచి ప్రాచుర్యం కల్పించండి : ప్రత్తిపాటి

- కొండవీడు కోట సమగ్రాభివృద్ధిపై ఢిల్లీలో కేంద్రపర్యాటక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌తో చర్చించిన మాజీమంత్రి ప్రత్తిపాటి

**యడ్లపాడు, మేజర్ న్యూస్:**

గొప్ప సాంస్కృతిక, చారిత్రాత్మక ప్రాము ఖ్యత కలిగిన కొండవీటు కోట అభివృద్ధికి సహకరించాలని, ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి అతిసమీపంలో ఉన్న కోట ప్రాంతం సహజసిద్ధమైన సరస్సులతో ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యకలాపాలకు అనువైన ప్రదేశమని, అలాంటి ప్రాంత అభివృద్ధిపై కేంద్రం ప్రత్యేక దృష్టి పెట్టాలని కేంద్ర పర్యాటకమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌ను మాజీమంత్రి, చిలక లూరిపేట శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు కోరారు. ఎంపీ లావు కృష్ణదేవరాయలుతో కలిసి మంగళవారం ఢిల్లీలో కేంద్రమంత్రిని కలిసిన ప్రత్తి పాటి చిలకలూరిపేట నియోజకవర్గానికే తలమా నికంగా నిలిచే కొండవీడు కోట ప్రాశస్త్యాన్ని, దాని అభివృద్ధి ఆవశ్యకతను షెకావత్ కు వివరించారు. జాతీయ, అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించ డమే లక్ష్యంగా కొండవీడు ప్రాంతానికి తొలుత ఇన్ క్రెడిబుల్ ఇండియా, దేఖో అప్నా దేశ్ విభాగాల కింద విస్తృత ప్రాచుర్యం కల్పించాలని ప్రత్తిపాటి కేంద్రమంత్రిని కోరారు.

### టీడీపీ హాయాంలో రూ.40కోట్లతో కొండవీడు కోట ఘాట్ రోడ్ అభివృద్ధి..

కొండవీడు కోట ప్రాంత భౌగోళిక స్వరూపాన్ని గుర్తించిన చంద్రబాబు నాయుడు 2018లో రూ.40కోట్ల వ్యయంతో కోట ఘాట్ రోడ్డును అభివృద్ధి చేశారని, తర్వాత అధికారంలోకి వచ్చిన



వైసీపీప్రభుత్వం కొండవీడు ప్రాంతాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని ప్రత్తిపాటి కేంద్రమంత్రికి తెలియచేశారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో పూర్తిగా కళతప్పిన కొండ వీడు కోటకు పూర్వవైభవం తీసుకురావడంతో పాటు, జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలన్నదే కూటమిప్రభుత్వ ఆలోచని ప్రత్తిపాటి కేంద్రమంత్రికి వివరించారు.

### కోటను జాతీయ వారసత్వ సర్క్యూట్ లో చేర్చండి...

కొండవీడు కోటను జాతీయ వారసత్వ సర్క్యూట్ లో చేర్చాలని, తద్వారా దాని ఖ్యాతి అంతర్జాతీయ స్థాయిలో ఇనుమడిస్తుందని ప్రత్తిపాటి తెలిపారు. కోటను సందర్శించడానికి వచ్చే పర్యాటకులకోసం ఫుడ్ కోర్టులు, రోప్ వే మార్గం, పురావస్తు మరియు పర్యాటక మౌలిక వసతుల కల్పనకు కేంద్రం నుంచి ఉదారంగా నిధులు వచ్చేలా చూడాలని ప్రత్తిపాటి షెకావత్ ను కోరారు. కోట యొక్క సమగ్రత, విశిష్టతను కాపాడటానికి కేంద్ర పురావస్తు విభాగం, సర్వే ఆఫ్ ఇండియా సహకారంతో కోట నిర్మాణం, గోడలు, అక్కడ ఉన్న సహజ సిద్ధమైన సరస్సులు, చారిత్రత కట్టడాల పునరుద్ధరణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ప్రత్తిపాటి కోరారు.

పర్యాటకుల్ని ఆకర్షించడానికి లైట్ మరియు సౌండ్ షోలు, గైడెడ్ హెరిటేజ్ వాక్ లు, వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణపై తక్షణమే కేంద్రపర్యాటక శాఖ దృష్టి పెట్టాలని కేంద్రమంత్రిని ప్రత్తిపాటి అభ్యర్థించారు.

## పిడుగురాళ్ల రూపురేఖలు మారుస్తా

### ఎమ్మెల్యే యరపతినేని





**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** పిడుగురాళ్ల జనరల్ బాడీ మీటింగ్ జానపాడు రోడ్డులోనే శుభమస్తు కళ్యాణమండపంలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సభకు మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. పిడుగురాళ్ల మున్సిపాలిటీ పరిధిలోని సమస్యలను ఈ జనరల్ బాడీ మీటింగ్ నందు ఎవరైనా ప్రస్తావించవచ్చు అని, అధికారుల దృష్టికి తీసుకురావచ్చు అని, తమ విజ్ఞప్తులను తెలియజేయవలసిందిగా కోరారు. పలువురు ప్రజలు తమ సమస్యలను అధికారులు దృష్టికి తీసుకువచ్చారు. తదనంతరం జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ.. పట్టణంలోని సమస్యలను ప్రాధాన్యత పరంగా గుర్తించి పరిష్కరించేందుకు జిల్లా, రాష్ట్రస్థాయి అధికారులతో సంప్రదించి, నిధులు తీసుకొచ్చేందుకు కృషి చేస్తానన్నారు. పిడుగురాళ్ల మున్సిపాలిటీని పల్నాడు జిల్లాలోని సుందరమైన, ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు, మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి కృషి చేస్తానన్నారు. ఊర చెరువు లోని వాటర్ ఫౌంటెన్ ను సుందరయ్యీకరించటంతో పాటు చెరువు చుట్టుపక్కల పార్కును అభివృద్ధి చేస్తానని, అదేవిధంగా కమ్యూనిటీ హాలు నిర్మించేందుకు కృషి చేస్తానన్నారు. ఆటోనగర్లో అంతర్గత రోడ్లు నిర్మించి తగిన సౌకర్యాలు కల్పిస్తానన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ పర్వతనేని శ్రీధర్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఉన్నాం భారతి (ఆంజనేయులు) పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పాండురంగ శ్రీను, రూరల్ అధ్యక్షుడు గండికోట వెంకటేశ్వర్లు, మైనార్టీ సెల్ అధ్యక్షుడు సయ్యద్ అమీర్ అలీ, తెలుగుదేశం పార్టీ నాయకులు, మహిళలు, కార్యకర్తలు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ విజిలెన్స్ విస్తృత తనిఖీలు

### రూ.12.10 లక్షల అపరాధ రుసుం విధింపు

**మంగళగిరి, మేజర్ న్యూస్:** విద్యుత్ శాఖ విజిలెన్స్ విభాగం పర్యవేక్షక ఇంజనీర్ బి విజయకృష్ణ, సిఆర్డిఏ సర్కిల్ ఆపరేషన్ విభాగ పర్యవేక్షక ఇంజనీర్ పి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో మంగళగిరిలోని డి వన్ సెక్షన్ పరిధిలో విస్తృత తనిఖీలు నిర్వహించినట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సిహెచ్ వెంకటేశ్వరరావు, ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జే సంజీవరావు లు మంగళవారం ఓ సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ తనిఖీల్లో 46 మంది అధికారులు 129 మంది సిబ్బంది, 46 బృందాలుగా ఏర్పడి 3121 సర్వీసులను తనిఖీ చేసినట్లు వారు తెలిపారు. మీటర్ ఉన్నప్పటికీ అక్రమంగా విద్యుత్ సౌర్యానికి పాల్పడుతున్న ఇద్దరు వినియోగదారులకు రూ.0.53లక్షలు, అనుమతించిన కేటగిరీ కాక ఇతర కేటగిరిలో విద్యుత్తు వాడుకుంటున్న తొమ్మిది మంది వినియోగదారులకు రూ.1.20లక్షలు, అనుమతించిన లోడు కంటే అదనంగా విద్యుత్తు వాడుతున్న 124 మంది వినియోగదారులకు రూ.10.37లక్షలు, మొత్తం కలిపి రూ.12.10 లక్షల అపరాధ రుసుం విధించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ అధికారులు మాట్లాడుతూ... విద్యుత్ సర్వీసుల తనిఖీలు భారత విద్యుత్ చట్టానికి లోబడి ఉంటాయన్నారు. వినియోగదారులందరూ వారి ప్రిమిసెస్ లో ఉండే విద్యుత్ మీటర్లకు తప్పనిసరిగా సీలు ఉండేటట్లు నిర్ధారించుకోవాలని, ఒకవేళ సీలు లేకపోయినా తుప్పు పట్టి ఊడిపోయినా వెంటనే సంబంధిత విద్యుత్ సిబ్బందికి రాతపూర్వకంగా తెలియజేయాలని సూచించారు.

# బుద్ధుడి త్యాగం ఫలితమే బౌద్ధం

- ప్రముఖ సైకాలజిస్ట్ ప్రత్యూష సుబ్బారావు
- వైభవంగా బుద్ధ పూర్ణిమ రజతోత్సవ వేడుకలు



**మంగళగిరి, మేజర్ న్యూస్:** గౌతమ బుద్ధుడి త్యాగం ఫలితమే బౌద్ధం అని, రాజ్యాన్ని, భార్యాబిడ్డల్ని వదిలి సమాజంకోసం త్యాగంచేసిన తొలి సామాజిక విప్లవ కారుడు గౌతమ బుద్ధుడు అని ప్రముఖ సైకాలజిస్ట్ ప్రత్యూష సుబ్బారావు కొనియాడారు. సోమవారం రాత్రి మంగళగిరిలోని రాయల్ కన్వెన్షన్ ఏసి మెగా ఫంక్షన్ హాల్లో బుద్ధపూర్ణిమ రజతోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎ.రజాహుస్సేన్ రచించిన" కళల సిరి పుస్తకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు అభ్యుదయకవి గోలి మధు అధ్యక్షత వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వ్యక్తిత్వ వికాస నిపుణులు ప్రత్యూష సుబ్బారావు మాట్లాడుతూ... సమాజంలో అవినీతి హింస, స్వార్ధం పెరిగిపోయిందని, ఈ పరిస్థితుల్లో బౌద్ధం ఒక్కటే మనకు దిక్కని అన్నారు. గౌతమ బుద్ధుడి మార్గం, పంచ శీల, అష్టాంగమార్గం నేడు మన దేశానికి అత్యవసర మని చెప్పారు. బుద్ధ విహార బోధి రేకా కృష్ణార్జునరావు మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో హింసాత్మక సంఘటనలు జరుగుతుండటం శోచనీయ మన్నారు. మహిళలపై, బాలికలపై అత్యాచారాలు జరగడం దురదృష్టమన్నారు. దేశంలో అశాంతి నెలకొని, సమాజం పెడమార్గం పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి పరిస్థితుల్లో బౌద్ధం ఒక్కటే ప్రత్యమ్నాయమన్నారు. మంగళగిరి సాహితీ కళావేదిక కన్వీనర్ గుత్తికొండ ధనుంజయరావు మాట్లాడుతూ గత 25 యేళ్ళుగా మంగళగిరిలో బుద్ధవిహార కార్యకలాపాలు సమాజానికి ఆదర్శంగా వున్నాయన్నారు. మనుషుల్లో కోపతాపాలు, ద్వేషం పెరిగిపోతోందని, ఫలితంగా కుటుంబ జీవితం పెడదోవపడుతోందన్నారు. మనిషి సత్ప్రవర్త నతో సమాజాన్ని గాడిలో పెట్టడానికి బౌద్ధమే శరణ్యమన్నారు. దామర్ల కుబేరస్వామి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో జరుగుతున్న హింసాత్మక సంఘటనల్ని నివారించాలంటే బౌద్ధమే శరణమన్నారు.. మహాత్మాగాంధీ కూడా బుద్ధుడిని ఆదర్శంగా తీసుకొని అహింసను ఆయుధంగా స్వీకరించారన్నారు.. మన సమాజం శాంతితో తులతూగటానికి బౌద్ధాన్ని ఆచరించ డమే తక్షణ కర్తవ్యమన్నారు. ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు కంచర్ల కాశయ్య మాట్లాడుతూ.. మంగళగిరిలో గత 25 యేళ్ళుగా జరుగుతున్న బుద్ధవిహార కార్యక్రమాల్లో తానూ భాగస్వామి కావడం సంతోషంగా వుందన్నా రు. మంగళగిరిని చైతన్యపురిగా, కళాసిరిగా ఇక్కడికళాకారులదర్నీ పరిచయంచేస్తూ కళల సిరి..మంగ ళగిరి పుస్తకం తేవడం ప్రశంసనీయమన్నారు. ప్రస్తుతంమన దేశంలో శాంతి నెలకొనాలంటే బౌద్ధం అవసరమన్నారు. మనుషుల్లో మానసిక శాంతి లోపిస్తోంది.. బౌద్ధం ద్వారానే తిరిగి శాంతిని నెలకొల్పగలమన్నారు.. బుద్ధుడి జ్ఞానమార్గమే ఈ దేశాన్ని విలువలతో, శాంతిమార్గంలో నడపగలదన్నారు. మానవత్వమే మనిషికి ఆదర్శంకా వాలని, అందుకు బుద్ధుడుచూపినమార్గమే ప్రత్యమ్నాయ మన్నారు. మనరాజధాని అమరావతి కూడా గత బౌద్ధ రాజధానే అన్నారు. కళా, సాంస్కృతిక పోషకులు నన్నపనేని నాగేశ్వరరావు మాట్లాడుతూమన సంపాదన సమాజానికి ఉపయోగపడాలన్నారు.. కులమతాలకు అతీతంగా ఏ మంచి కార్యక్రమం జరిగినా సహాయ సహకారాల్ని అందించగలమన్నారు. బుద్ధభూమి పత్రిక సంపాదకులు గోలి సీతారామయ్య మాట్లాడుతూ.. ఈ వైశాఖ పున్నమికి ఆయన పుట్టినరోజు సంరంభాన్ని మంగళగిరిలో జరుపు కోవడం గొప్ప సందర్భం, అదృష్టం అన్నారు. ఈకార్యక్రమంలో విశ్వశాంతి కళాపరిషత్ అధ్యక్షులు పొట్లాబత్తుని లక్ష్మణరావు, డాక్టర్ భూసురపల్లి వెంకటేశ్వర్లు, ఆహ్వాన కమిటీ కోశాధికారి చిలక శ్రీధర్, కవి సందుపట్ల భూపతి, జొన్నాదుల నాగమల్లేశ్వరరావు, కొడాలి రవి, బాబు షేక్ జాన్ బాషా, మహమ్మద్ యూసఫ్, కంచర్ల క్రాంతి,, దాసరి శ్రీనివాస్, కౌతరపు రామచంద్రరావు, రేఖా నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు వెన్నుదన్నుగా నిలుస్తాం

- గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్
- ఉపకరణాలు అందించేందుకు అర్హుల గుర్తింపు



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** దివ్యాంగులకు ఉపకరణాలు ఇవ్వడం ద్వారా వారికి వెన్నుదన్నుగా నిలవబోతున్నామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. మంగళవారం గుంటూరు తూర్పు నియోజకవర్గంలో దివ్యాంగులకు ఉపకరణాలు అందించేందుకుగాను అర్హుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గ్రంధాలయ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, దివ్యాంగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పూదోట సునీల్ తోకలిసి ఎమ్మెల్యే నసీర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ దివ్యాంగులను, వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించారు. ఎంత కాలం నుంచి సమస్య ఉంది ? ఏ విధంగా అవయవ లోపం ఏర్పడింది ? కుటుంబ పరిస్థితి ఎలా ఉంది ? అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరి వద్దకు వెళ్లి అధైర్యపడవద్దని సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలుస్తుందని చెప్పారు . గత ప్రభుత్వంలో దివ్యాంగులకు ఇచ్చిన ఉపకారణాలు వారికి ఉపయోగపడేవి కావని, దీంతో తీవ్ర సమస్యలు ఎదుర్కొనే వారిని గుర్తు చేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో దివ్యాంగులకు ఎలాంటి పరికరాలు అవసరమో గుర్తించి, కొలతలు తీసుకొని అందించేందుకు సీఎం చంద్రబాబు నాయుడు ఏర్పాట్లు చేశారని ఆయన వెల్లడించారు. ఉపకారణాలు సిద్ధం చేస్తున్న ఆలింకో సంస్థ ప్రతినిధులకు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో దివ్యాంగులకు రెండు సెంట్ల స్థలం ఇచ్చేందుకు సీఎం చంద్రబాబు నాయుడు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఇల్లు కట్టుకోలేని వారికి ప్రభుత్వమే నిర్మించి ఇస్తుందని వెల్లడించారు.

**నేటి జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి**

గుంటూరులోని జలగం రామారావు హైస్కూల్ లో ఈ నెల 14న నిర్వహించనున్న మెగా జాబ్ మేళాను సద్విని యోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. జాబ్ మేళా సందర్భంగా ఏర్పాట్లను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సుమారు 50 ప్రముఖ కంపెనీలు జాబ్ మేళాలో పాల్గొంటున్నా యని, యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# నాయీ బ్రాహ్మణ ఫెడరేషన్ ద్వారా ఆధునిక సెలూన్ కు 10 లక్షలు రుణం అందించాలి



**గుంటూరు,రూరల్ మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ నాయీబ్రాహ్మణ ఫెడరేషన్ ద్వారా ఏపీలో ఉన్న నగరాలలో మున్సిపల్ హెడ్ క్వార్టర్స్ లో నాయీ బ్రాహ్మణ క్షవరవృత్తిదారులకు ఆధునిక సెలూన్లు ఏర్పాటు నిమిత్తం 10 లక్షల రూపాయలు సబ్సిడీ రుణాలు అందించి క్షవరవృత్తి దారులను ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు తాటికొండ నరసింహారావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అనాదిగా భావించి క్షవర వృత్తిని నమ్ముకొని వృత్తికి ఆదాయం లేని రోజుల్లో వృత్తిని దైవంగా భావించి ఈ సమాజానికి సేవలందించిన క్షవర వృత్తుదారుల జీవితాలు సంక్షోభంలోకి నెట్టివేయబడ్డాయని ఆవేదన చెందారు. కార్పొరేట్ శక్తులు సెలూన్ రంగంలో ప్రవేశించి కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టి నాయీబ్రాహ్మణ వృత్తి దారులు పొట్టలు కొడుతున్నారని వృత్తి ని నమ్ముకొని అనాదిగా జీవిస్తున్న బార్బర్ షాప్ వాళ్లని ఆదుకొనుటకు నేటి కుటుంబ ప్రభుత్వం కృతనిశ్చయముతో ముందుకు వస్తున్నది ఆశాభావం వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నాయ బ్రాహ్మణులకు ఫెడరేషన్ ఇచ్చి వృత్తిదారులను ఆదుకున్నటువంటి తొలి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ అని గుర్తు చేశారు. నేడు చంద్రబాబు ప్రభుత్వం దేవాలయాలలో పనిచేసే క్షురకులకు 25 వేల రూపాయలు వేతనాన్ని పెంచటం హర్షనీయమన్నారు అదేవిధంగా బార్బర్ షాప్ ఉన్న ప్రతి నాయీ బ్రాహ్మణడకు 200 యూనిట్లు ఉచితంగా విద్యుత్ అందించాలని నరసింహారావు ప్రభుత్వాన్ని కోరారు. ప్రకటన విడుదల చేసిన వారిలో నాయి బ్రాహ్మణ జేఏసీ గుంటూరు అర్బన్ కమిటీ కార్యదర్శి తిరువళ్లూరు హరినాథ్ బాబు సౌందర్య శాలల సంక్షేమ విభాగం కార్యదర్శి జి భాస్కర్ ఉపాధ్యక్షులు పి శ్రీమన్నారాయణ ఎన్ రవీంద్ర ఉన్నారు